# కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల బ్రతుకులు ఆగం

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**- గుమ్మడిదలలో బీఆర్ఎస్ ఆటో యూనియన్ జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ**











**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ బిఆర్టియు మల్లికార్జున ఆటో అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం గుమ్మడిదల ప్రధాన వీధుల గుండా ఆటో ర్యాలీ నిర్వహించగా, ఆటో యజమానులు, డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు జీతం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, నేటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కూలీలు, కార్మికులు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, డ్రైవర్లు సంఘటితంగా ముందడుగు వేస్తేనే ప్రభుత్వాలు పట్టించుకుంటాయని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఆటో డ్రైవర్లందరికీ బీమా సౌకర్యం కల్పించేందుకు బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, తుపాకుల రాజు, వెంకట్రామిరెడ్డి, సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, రుక్మారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, మురళి, ప్రకాష్, గణేష్, చక్రపాణి, రమేష్, ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి వీర, అశ్వక్ ఖాన్, వెంకటేష్, శ్రీకాంత్ లక్ష్మీపతి, శివ, రమేష్, దయానంద్, స్థానిక నాయకులు, ఆటో యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల అధ్యక్షుడిగా అనిల్ రెడ్డి





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బీజేవైఎం మండల అధ్యక్షుడిగా అమ్మగారి అనిల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు కావలి ఐలేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, యువతను సంఘటితం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# నానో యూరియా పిచికారి అవగాహన కార్యక్రమం



**వాస్తవ తెలంగాణ /వెల్దుర్తి /సెప్టెంబర్ 12/ శుక్రవారం** వెల్దుర్తి గ్రామంలో లో నానో యూరియా పిచికారి గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. నానో యూరియా ఎకరానికి 500%ఎశ్రీ% అవసరం. సాధారణ యూరియా ద్వారా మొక్కకి నత్రజని 30శాతం మాత్రమే అందుతుంది. అదే నానో యూరియా ద్వారా నత్రజని మొక్కకి 80శాతం అందుతుంది. నానో యూరియా సాధారణ యూరియా కంటే తక్కువ ధర మరియు ఎక్కువ నత్రజని మొక్కకి అందిస్తుంది. దీని వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని ఏఈఓ మాజిద్. ఈ కార్యక్రమంలో రైతులు తోట నర్సింలు, ఏఈఓ లు మాజిద్ అలీ, వందన, సాయి కిరణ్ పాల్గొన్నారు

# ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా జిన్నారం లో సేవా పక్వాడ్

**- నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజలకు సేవలు అందించాలి : ఎంపీ రఘునందన్ రావు**





**జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పక్షం ( సేవా పక్వాడ్) జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సేవా పక్వాడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సేవా పక్షంతో పనిచేయాలని ప్రజలకు ఉపయోగపడే పనులు నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలు తీర్చాలని ప్రజలతో మమేకమై ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 17 తేదీన జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు మంచి సేవ భావంతో రక్తదానం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, నాయకులు శంషాబాద్ రాజు, వంగేటి రాజిరెడ్డి, పూదూరి సుధాకర్, మాణిక్యం, రమణ సింగ్, గుమ్మడిదల మండల అధ్యక్షులు కావాలి ఐలేష్, గోవర్ధన్ రెడ్డి, నాయకులు మద్దూరి రాజు, నల్లగండ్ల అశోక్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 12** బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును పుల్కల్, చౌటకూర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసారు. హైదరాబాద్ లోని హరీశ్ రావు ఇంటికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, బీఆర్ఎస్ నియోజకవర్గ అగ్రనేత పట్లోళ్ల జైపాల్ రెడ్డిల అధ్వర్యంలో శుక్రవారం తరలివెళ్లి పుష్పగుచ్చం అందజేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న హరీశ్ రావుపై లేని పోని ఆరోపణలు వస్తుండటంతో ఆయనకు మద్దతుగా ఆయా మండలాల నుండి పెద్ద సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లి సంఘీభావం ప్రకటించారు. హరీశన్న మీ వెంటే మేమున్నామంటూ మనో ధైర్యాన్ని కల్పించారు. పార్టీలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన తట్టుకుని నిలబడిన హరీశ్ రావుది మచ్చలేని వ్యక్తిత్వమని, తెలంగాణ ప్రజానీకానికి ఆయన జీవితం తెరిచిన పుస్తకమని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పేర్కొన్నారు. మాజీ మంత్రిని కలిసినవారిలో బీఆర్ఎస్ పుల్కల్, చౌటకూర్ మండలాల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్, చౌకంపల్లి శివకుమార్, ఉమ్మడి పుల్కల్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు బక్కారెడ్డి కిష్టారెడ్డి, నాయకులు పడమటి రమేశ్, కిషన్ గౌడ్, తుంగె ఆనంతి, రాజాగౌడ్, జాఫర్, మొగులయ్య, దేవయ్య, కరణం హన్మంతరావు, మల్లారెడ్డి, దర్శన్ రెడ్డి, పల్లె చంద్రశేఖర్ ముదిరాజ్ తదితరులున్నారు.

# వానాకాలంలో వంతెన కష్టాలు



**వాస్తవ తెలంగాణ వెల్దుర్తి శుక్రవారం,12,** మాసాయిపేట మండల కేంద్రంలో రైల్వే వంతెన ఇది వర్షం కూసింది అంటే చాలు వాన నీరు చేరి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవు తాయి. బ్రిడ్జి కింద నీళ్లు ఉండడంతో ఓ మహిళ గోడ సహాయంతో ఇబ్బంది పడుతూ నడుచుకుంటూ వెళ్ళింది. జాతీయ రహదారి 44 చేరుకోవాలంటే బ్రిడ్జి కింద నుంచి, దారిపల్లి అక్కింపేట్,అచ్చంపేట, నుండి వెళ్లే వద్దాలాది వాహనాలు వెళుతున్నాయి. గత వారం రోజుల నుంచి కురిసిన వర్షాలకు బ్రిడ్జ్ కింద భారీగా వర్షపు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. వృద్ధులు, మహిళలు, చిన్నారులు కాలినడకన వెళ్లాడానికి కష్టంగా మారింది. భారీ వర్షం కురిసిన ప్రతిసారి నాలుగు అడుగుల ఎత్తు వరకు నీటిమట్టం పెరిగి అవసర పరిస్థితి లో వెళ్ళడానికి ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద నీరు నిలిచిపోయి రాకపోకలు అవస్థలు పడుతున్నారు. ప్రతి ఏటా ఇదే సమస్య ఎదురవుతున్న సర్వే అధికారులు స్పందించడం లేదు. ఇకనైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి బ్రిడ్జి కింద నుంచి నీరు బయటకు పోయేలాగా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# మనోహరబాద్ లో ఘనంగా మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు.





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహర బాద్ లో ఘనంగా మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలు మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రపంచమంతటా జాష్ నే ఈద్ మీలాద్ - ఉన్ - నబి పండుగను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందాన్నారు మనోహరబాద్ గ్రామంలో ని మస్జిద్ లో నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ గల్లీ గల్లీలో ర్యాలీ నిర్వహించరు, ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు మాట్లాడుతూ మమ్మద్ ప్రవక్త జన్మించి 1500 సంవత్సరాలు. మహమ్మద్ ప్రవక్త అందరినీ శాంతి మార్గంలో నడవాలని అన్ని మతాలను గౌరవించాలని అందరితో సోదర భావంతో మెదిలే భావం ఉండాలని సత్యం అహింసా మార్గంలో నడుస్తూ అల్లాహ్ ను పూజించాలని. అల్లాహ్ అందరిని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో అందరిని చల్లగా చూడాలని దేవుడిని వేడుకున్నామని ముస్లిం సోదరులు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సుభాష్ గౌడ్, మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి జావీద్ పాషా, కమిటీ అధ్యక్షులు అజీజ్ ఖాన్, సమద్ నాయిమ్, రాజక్, రఫిక్, షారుపుదిన్, మహమ్మద్ బేగ్, సంయుద్దీన్, గౌస్, ఫహీమ్, ఉస్మాన్, గులాం, జిలాని, మొయిజ్, ఆఫ్సార్, ఈర్షద్, అజ్జు, లాయక్, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మొదటి దఫా చేయూత



**వాస్తవ తెలంగాణ /మాసాయిపేట్ /సెప్టెంబర్ 12 /శుక్రవారం** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు బేస్మెంట్ లెవెల్ మొదటి దఫా చేయూత రావడం అందరికి సంతోషకరం. అయితే ఒకరికి మాత్రమే వారి యొక్క బ్యాంకు అకౌంట్ వివరాలు సక్రమంగా %వఖ్జ% కాలేనందున లబ్ధిదారునికి డబ్బులు జమ కాలేదు, అందుకు గాను రామంతాపూర్ తాండ కాంగ్రెస్ కార్యకర్తల దృష్టికి రాగ వెంటనే పై అధికారులకు నిధుల విడుదల జాప్యం ను తెలియజేస్తూ నర్సాపూర్ ఇంచార్జ్ రాజన్నా కు సమాచారం అందించిన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు రోజులలో లబ్దిదారుని ఖాతాలో జమ చేయబడ్డాయి. తదనంతరం వారికీ విత్ డ్రా చేసి అందించడం జరిగింది.

# రోడ్డుపై వృధాగా పోతున్న మంచినీరు

**మంచినీరు పైప్ లైన్ లీకేజీ వృధాగా పోతున్న నీరు పట్టించుకోని పురపాలక సంఘం**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుంది కానీ త్రాగునీటి వృధాను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు గుమ్మడిదల పురపాలక సంఘం పక్కన వున్న కాలనీ హాస్టల్ రోడ్ ఎల్లమ్మ గుడికి మరియు రైతు వేదిక, మల్లన్న గుడి కి పోయే దారిలో గత కొన్ని నెలలుగా పైప్ లైన్ లీకేజీ అయ్యి మంచి నీరు వృధాగా పోతుంది. రోడ్డుపై నీరు పోవడం పాదచర్లకు ఇబ్బంది కలుగుతుందని ఈ విషయం గ్రామస్తులు పలు మార్లు మున్సిపల్ అధికారులకు, సిబ్బంది తెలియజేసిన ఇంతవరకు ఎటువంటి పట్టింపు లేకుండా వ్యవహారిస్తున్నారు. ఇకనైనా అధికారులు పైప్ లైన్ లీకేజీని గుర్తించి తగు చర్యలు తీసుకొని మంచినీరు వృధా పోకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

